# నవభూమి

## జిల్లా అనుబంధం

27 మార్చి ,2025 గురువారం | పేజీలు:4

www.epaper.navabhoomi.in




### పార్లమెంట్లో త్రిభువన్ సహకార విశ్వవిద్యాలయ

# బిల్లుపై ఎంపి హర్షం

- వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య
- దేశవ్యాప్తంగా సహకార రంగ విస్తరణకు శాటిలైట్ క్యాంపస్ లు అవసరం
- వరంగల్ రైతులు, సహకార కార్మికుల సంక్షేమం కోసం పరిశీలిస్తున్నాం
- వరంగల్ ఎంపి, డాక్టర్ కడియం.కావ్య




**జనగామ నవభూమి ప్రతినిధి మార్చ్ 26** సహకార రంగంలో సమగ్ర అభివృద్ధిని సాధించవచ్చని నైపుణ్యం కోసం విశ్వవిద్యాలయాల స్థాయి సంస్థలను నెలకొల్పడం హర్షనీయమని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. త్రిభువన్ సహకార విశ్వవిద్యాలయ బిల్లుపై బుధవారం ఎంపీ డా.కడియం కావ్య పార్లమెంట్లో అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. సహకార రంగంలో వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించేందుకు దేశవ్యాప్తంగా శాటిలైట్ క్యాంపస్లను ప్రోత్సహించాలని వరంగల్ ఎంపీ సూచించారు. లోక్సభలో త్రిభువన్ సహకార విశ్వవిద్యాలయ బిల్లు ఆశాకిరణాలతోపాటు అనిశ్చితిని కూడా తెస్తోందని, వరంగల్ రైతులు, సహకార కార్మికుల సంక్షేమం కోసం దీనినిజాగ్రత్తగా పరిశీలిస్తున్నామన్నారు. గుజరాత్లోని ఆనంద్లో ఈవిశ్వవిద్యాలయం ఏర్పాటు సహకార రంగంలో శిక్షణ, పరిశోధనకు ఊతమిస్తుందని వరంగల్ రైతులకిది అందు బాటులో ఉంటుందా,?అని ప్రశ్నించారు. ఇర్మాను విశ్వవిద్యాలయంగా మార్చడం సానుకూలమైనప్పటికీ, గ్రామీణ భారత అవసరాలకు ఇది ఎలా సరిపోతుందని ఎంపీ డా.కడియం కావ్య ఆందోళన వ్యక్తం చేశారు.తెలంగాణలో శాటిలైట్ క్యాంపస్లు, మొబైల్ శిక్షణ యూనిట్లు ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. సహకార ఉద్యోగుల సామర్థ్యం కోసం 5 ఏళ్ల కార్యాచరణ ప్రణాళిక, 50శాతం గ్రామీణ కార్మికులకు శిక్షణ,10 ప్రాంతీయ కేంద్రాలకు ఏర్పాటు వంటి లక్ష్యాలను బిల్లులో చేర్చాలని డా. కావ్య కోరారు. వరంగల్ కాకతీయ వారసత్వం సామూహిక పురోగతిని నేర్పిందన్నారు.ఈబిల్లు చిన్న రైతులకు, గ్రామీణ ప్రాంతాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సమానత్వ దీపస్తంభంగా ఈబిల్లు ఉపయోగపడాలని తెలిపారు. సహకార లభ్యత సమ్మిళిత భావన, పారదర్శకత కోసం ఈబిల్లును సమర్థ వంతంగా రూపొందించాలని సభను కోరారు.గ్రామీణులకూ ఉపకరించే సహకార బిల్లు కోసం వరంగల్ ప్రాంతం, తెలంగాణ రాష్ట్రం ఎదురుచూస్తోందని వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య అన్నారు.

### ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక

# తనిఖీ చేసిన డిఎంహెచ్ఓ

డాక్టర్ కె.మల్లికార్జున రావు



**పాలకుర్తి నవభూమి మార్చి 26** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని జిల్లా వైద్యాధికారి డాక్టర్ కె.మల్లికార్జున రావు బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఉన్నత ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు.ఈసందర్భంగా మాట్లాడుతూ.. వైద్యులు ఎల్లప్పుడూ రోగులకు అందుబాటులో ఉండాలని,ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో ప్రసవాల సంఖ్య పెంచాలన్నారు.ప్రతి గర్భిణీ స్త్రీ ఇంటి వద్దకు వెళ్లి ప్రత్యేకంగా కలిసి ఆరోగ్య సూచనలు అందించాలని కోరారు.ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లకుండా ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీల సంఖ్య పెంచాలని తల్లి శిశువు మరణాలను తగ్గించాలని అన్నారు. కుక్క కాటు పాము కాటు తేలు కాటు కు మందులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు.వేసవిలో ఎండ దెబ్బకు గురి కాకుండా ప్రతి సెంటర్ లో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అలాగే మందులు అందుబాటు లో ఉండాలని ఆసుపత్రి సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో పీహెచ్ సి ఇన్చార్జి డాక్టర్ సిద్ధార్థ రెడ్డి హాస్పిటల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

### రఘుపల్లిలో ప్రారంభమైన

# మినీ మేడారం జాతర



2

### పలు బాధిత కుటుంబాలకు

# ఝాన్సీరెడ్డి పరామర్శ



2

## హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి పొందిన మద్దిని రమేష్



**మహబూబాబాద్ టౌన్ మార్చి 26, నవభూమి:** 1992 బ్యాచ్‌లో ఏఆర్ కానిస్టేబుల్‌గా భర్తీ అయిన మద్దిని రమేష్ ఇటీవల హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా ఆయన మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.ప్రస్తుతం రమేష్ జిల్లా ఎస్పీ డ్రైవర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. పదోన్నతి పొందిన మద్దిని రమేష్‌ను ఎస్పీ అభినందించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## ట్రాఫిక్ పోలీసులకు ఎస్పీ అభినందనలు - ఫ్లాస్కుల పంపిణీ





**మహబూబాబాద్ టౌన్ మార్చి 26, నవభూమి:** ట్రాఫిక్ పోలీసుల అంకితభావాన్ని గుర్తించి, మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఫ్లాస్కులను పంపిణీ చేసి ప్రత్యేకంగా శాలువాతో సన్మానించారు.అండర్ బ్రిడ్జి మూసివేయబడిన సమయంలో రైల్వే గేట్ సమీపంలో ట్రాఫిక్‌ను సమర్థవంతంగా పర్యవేక్షించి, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సేవలందించిన పోలీసు సిబ్బంది అద్భుతమైన విధి నిర్వహణను ప్రదర్శించారని ఎస్పీ ప్రశంసించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది కష్టపడి పనిచేస్తూ ప్రజా సంక్షేమం కోసం అంకితభావంతో సేవలందిస్తున్నారు. ఎండాకాలంలో సూర్యుడి తాపాన్ని ఎదుర్కొంటూ విధులు నిర్వహించడం చాలా కష్టమైన పని. నీరు ఎక్కువగా తాగుతూ, వీలైనంత వరకు నీడలో ఉండి విధులు నిర్వర్తించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ తిరుపతి రావు, ఎస్‌బి సీఐ చంద్రమౌళి,టౌన్ సీఐ దేవేందర్, ఆర్ఐలు అనిల్, నాగేశ్వర్రావు పాల్గొన్నారు.

## నాల్గవ రోజున.పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంతం

### డిఈఓ రమేష్

**జనగామ నవభూమి ప్రతినిధి మార్చ్ 26** నాల్గవ రోజు పదవ తరగతి గణితం పబ్లిక్ పరీక్షలు బుధవారం ప్రశాంతంగా జరిగినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ తెలిపారు నాలుగవ రోజున జరిగిన మొత్తం 41 పరీక్షా కేంద్రాలలో జరిగినదన్నారు పరీక్షకు జిల్లాలో రెగ్యులర్ విద్యార్థులు 6238 మంది విద్యార్థులకు 6233 మంది విద్యార్థులు హాజరయ్యారని ఐదుగురు విద్యార్థులు అనుపస్థితి కావడం జరిగిందన్నారు.హాజరు శాతం 99.92గా నమోదైనట్లు తెలిపారు. అలాగే ప్రైవేటు (ఒకసారి ఫెయిల్ అయిన విద్యార్థులు) ఇద్దరు హాజరవ్వడం జరిగిందన్నారు.పరీక్షా కేంద్రాలను రాష్ట్ర పరిశీలకులు ఎస్. శ్రీనివాసాచారి జాఫర్గడ్, పాలకుర్తి లలో నాలుగు పరీక్ష కేంద్రాలను సందర్శించారని, అలాగే ప్రత్యేకత బృందాలు ఏడు పరీక్ష కేంద్రాలను సందర్శించడం జరిగిందన్నారు.ప్రభుత్వ పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ టి. రవికుమార్ జనగామలో గల రెండు కేంద్రాలను పరిశీలించారని, నేటి పరీక్ష ప్రశాంతంగా జరిగిందని జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ తెలిపారు.

## రఘుపల్లిలో ప్రారంభమైన

# మినీ మేడారం జాతర

◆ మేడారం పూజారుల ఆద్వర్యంలో గద్దె పైకి చేరుకున్న సారలమ్మ



**కాటారం,మార్చి 26 నవభూమి ప్రతినిధి:**కాటారం మండలం గూడూరు గ్రామ పంచాయతీ పరిధిలోని రఘుపల్లి శివారులో మైలమ్మ చెలుకలో 40 సంవత్సరాల క్రితం వెలిసిన ఈ ప్రాంత ప్రజల ఆరాధ్య దైవం అయినా వన దేవతలు సమ్మక్క, సారలమ్మ ల జాతర బుధవారం రోజున ప్రారంభమైంది.ప్రతి సంవత్సరం నిర్వహించే జాతరను బీజేపీ పెద్దపల్లి కాంటెస్టెడ్ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ ఆధ్వర్యంలో మొదటి రోజు మేడారం నుండి వచ్చిన పూజారులు సిధాబోయిన లక్ష్మణ్ రావు,చందా హన్మంత్ రావు,ఆలయ పూజారులు జంబుల పోచయ్య,పెరుమాండ్ల లచ్చయ్య ల ఆధ్వర్యంలో మొదటి రోజు గద్దె పైకి సారక్క దేవతను తీసుకోని వచ్చి,ఆడపడుచులు అందరు పసుపు కుంకుమలతో కొబ్బరికాయలు కొట్టి పూజలను ప్రారంభించారు.గురువారం రోజున చుట్టూ ప్రక్కల గ్రామాల ప్రజల ఆద్వర్యంలో సమ్మక్క తల్లిని గద్దె పైకి తీసుకోని వచ్చి,జాతరను అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలి అని గోమాస శ్రీనివాస్ తెలిపాడు.ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు పాగె రంజిత్ కుమార్,సీనియర్ నాయకులు గంట అంకయ్య, భూత్ అధ్యక్షులు బొమ్మెల్ల లింగయ్య,నేతకాని భీమ్ సైనిక్ దళ్ అధ్యక్షులు జవ్వాజి తిరుపతి,నేతకాని సంఘం స్టేట్ యూత్ ప్రెసిడెంట్ గజ్జె రాజ్ కుమార్,నేతకానీ సంగం జిల్లా యువ నాయకులు గోమాసే విక్రమ్, బీజేపీ నాయకులు గంట బాపు, బొమ్మెల్ల శ్రీకాంత్, సుధాకర్ మహిళలు సమ్మక్క,గంట మోహన్, గోమాస నగేష్ గ్రామ పెద్దలు,మహిళలు యువకులు పాల్గొన్నారు.



## పలు బాధిత కుటుంబాలకు

# ఝాన్సీరెడ్డి పరామర్శ


◆ పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీరాజేందర్ రెడ్డి

**పాలకుర్తి నవభూమి మార్చి 26** జనగామ జిల్లా పాలకుర్తి పాలకుర్తి మండలం లక్ష్మీనారాయణపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకురాలు యశోద మృతిచెందగా, బాధిత కుటుంబాన్ని పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి బుధవారం పరామర్శించి, బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు.ఈ సందర్భంగా ఝాన్సీరెడ్డి మాట్లాడుతూ..పార్టీకి సేవ చేసిన నేతల త్యాగాలను మేము మరవలేము.వారి కుటుంబాలకు ఎల్లప్పుడూ మేము అండగా నిలుస్తాము అని అన్నారు.నర్సయ్య కుటుంబానికి ఝాన్సీరెడ్డి పరామర్శ:లక్ష్మి నారాయణపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నర్సయ్య మృతిచెందిన సంగతి తెలుసుకుని ఇంటికి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.నాగన్న కుటుంబానికి ఝాన్సీరెడ్డి పరామర్శ:లక్ష్మి నారాయణపురం గ్రామానికి చెందిన మరొక సీనియర్ నేత నాగన్న ఇటీవల మృతి చెందగా, మృతుని ఇంటికి వెళ్లి బాధిత కుటుంబానికి సంతాపం వ్యక్తం చేశారు.ప్రతి ఒక్కరి కుటుంబాన్ని ఓదార్చి, పార్టీ తరపున తమ మద్దతును తెలియజేశారు.అనంతరం..పాలకుర్తి మండలం వావిలాల గ్రామానికి వనపర్తి యాకయ్య అనారోగ్యంతో బాధపడుతుండగా బాధితుని ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని,బాధితునికి అవసరమైన వైద్య సహాయంపై చర్చించి, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గిరాగని కుమారస్వామి, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, మైనారిటీ నాయకులు మహమ్మద్ మదార్,సీనియర్ నాయకులు, పలువురు కాంగ్రెస్ నాయకులు, యువజన నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





## రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తుల ఆహ్వానం



**కాటారం,మార్చి 26 నవభూమి ప్రతినిధి:**రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాల మేరకు కాటారం మండలం లోని ఆసక్తి గల నిరుద్యోగ యువతి,యువకులు రాజీవ్ యువ వికాసం పథకం కొరకు 05/04/2025 తేది లోపు దరఖాస్తులను ఆన్లైన్లో సమర్పించి,ఆ దరఖాస్తు ప్రింటు ను బెనిఫిషరీ పాస్ ఫోటో,ఇతర ధ్రువ పత్రాలు జత పరిచి,ఇట్టి దరఖాస్తులను మండల ప్రజా పరిషత్ కార్యాలయం లోని ప్రజా పాలన సేవా కేంద్రం నందు కార్యాలయ పని వేళలలో సమర్పించ గలరని కాటారం ఎంపిడిఓ అడ్డూరి బాబు ఒక ప్రకటనలో తెలియజేసాడు.

## ఊట్లపల్లిలో లెవెల్ వంతెన తొలగించి హైలెవల్ వంతెన నిర్మించాలి



**మహాముత్తారం మార్చి26 నవభూమి:** మహాముత్తారం మండలం పోలారం గ్రామపంచాయతీ పరిధిలో గల ఊట్లపల్లి గ్రామానికి వెళ్లే రహదారిలో లోలెవెల్ వంతెన పై నీరు చేరి రాకపోకలకు ఇబ్బంది కలిగిస్తుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని పొలాలు, వాగు నుండి వచ్చే నీరు లోలెవెల్ వంతెనపై నిత్యం పారుతుంటుంది. ఇక వర్షాకాలం వస్తే వరద ఉధృతి ఎక్కువై రాకపోకలు బంద్ అవుతాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి హైలెవెల్ వంతెన నిర్మించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## పలు అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం

**కాటారం,మార్చి 26 నవభూమి ప్రతినిధి:**కాటారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం రోజున కాటారం ఎంపిడిఓ అడ్డూరి బాబు అధ్యక్షతన మండల అధికారులతో కలిసి గ్రామ పంచాయతీ కార్యదర్శులకు,ఉపాధి హామీ సిబ్బందితో కలిపి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఇట్టి కార్యక్రమంలో మండలంలోని గ్రామాలలో పలు అభివృద్ధి పనుల గురించి చర్చించారు.వివరాల్లోకి వెళ్ళితే గ్రామాలలో మంచి నీటి సమస్యపై చర్చ,ఉపాధి హామీ పనుల ప్రగతి, ఇందిరమ్మ ఇళ్ల ప్రగతి,ఎల్ఆర్ఎస్ ఓపెన్ ప్లాట్స్, ఇంటి పన్నుల చెల్లింపు పై సమీక్ష,సివిల్ సప్లై కొత్త రేషన్ కార్డుల దరఖాస్తుల పరిశీలన,రాజీవ్ యువ వికాసం పథకం అమలు పై చర్చించారు.ఈ సమావేశంలో మండల రెవిన్యూ అధికారి నాగరాజు,ప్రాజెక్ట్ డైరెక్టర్ (హౌసింగ్),ఎంపీడీవో అడ్డూరి బాబు, మండల పంచాయతీ అధికారి వీరస్వామి,ఏఈ మిషన్ భగీరథ,గ్రామ పంచాయితీ కార్యదర్శులు,రెవెన్యూ సిబ్బంది,ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.



### బీసీ నిరుద్యోగ యువతకు రాజీవ్ యువవికాసం

# పథకాన్ని ప్రకటించిన ప్రభుత్వం

**జనగామ నవభూమి ప్రతినిధి మార్చ్ 26** తెలంగాణ రాష్ట్రంలో వెనకబడినతరగతుల కులాలకు(బిసి,యంబిసి,ఈబీసీ,ఈడబ్ల్యూ ఎస్)వర్గాలకు చెందిన నిరుద్యోగయువతకు స్వయం ఉపాధి అవకాశాలు తద్వారా ఆర్థిక పురోగతి పెంపొందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన రాజీవ్ యువ వికాసం పథకం ప్రకటించిందని బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారి బి.రవీందర్ తెలిపారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ పథకం క్రింద బి.సి నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి పథకాలు అందించడానికి ప్రణాళికను ఆమోదించినదన్నారు.కావున జిల్లాల్లో అర్హత ఆసక్తి కల్గిన వారు ఓ బి ఏం ఏంఎస్ ఆన్లైన్ పోర్టల్ హెచ్ టి.టీ పి ఎస్,://టీ జి ఓ బి ఏం ఏం ఎస్ ఎన్ ఈ డబ్ల్యూ.సీజిజి.గౌట్.ఇన్ ద్వారా దరఖాస్తులు నమోదు చేసుకోవచ్చునని తెలిపారు.అర్హతా ప్రమాణాలు(1).ఆదాయ పరిమితి:గ్రామీణ ప్రాంతాలు: సంవత్సరానికి 1,50,000,పట్టణ ప్రాంతాలు: సంవత్సరానికి2,00,000 (మునిసిపాలిటీలు,మున్సిపల్ కార్పొరేషన్లు, నగర పంచాయతీలు)రేషన్ కార్డు వివరాలు దరఖాస్తు ఫారమ్‌లో ఇవ్వబడతాయన్నారు రేషన్ కార్డ్ అందుబాటులోలేనిసందర్భ%శీ%లో, అభ్యర్థి మీసేవ ద్వారా జారీ చేయబడిన ఆదాయ ధృవీకరణ పత్రాన్ని సమర్పించాలి.(2)వయో పరిమితి,వ్యవసాయేతర పథకాలకు 21-55 సంవత్సరాలు (అమలు చేసిన సంవత్సరం జూలై 1 నాటికి వ్యవ సాయం అనుబంధ రంగాలకు 21-60 సంవత్సరాలు.(3). అవసరమైన పత్రాలు:- ఆధార్ కార్డ్ రేషన్ కార్డ్ (లేదా) ఆదాయ ధృవీకరణ ప తన్ కుల ధృవీకరణ పత్రం (తెలంగాణ ఏర్పడిన తర్వాత జారీ చేయబడింది)శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్ (రవాణా రంగ పథకాల కోసం).పట్టాదార్ పాస్‌బుక్ (వ్యవసాయ పథకాల కోసం) సదరన్ సర్టిఫికేట్(పిడబ్ల్యూడీ ల కోసం) పాస్‌పోర్ట్-పరిమాణ ఫోటోగ్రాఫ్, హాని కలిగించే సమూహ ధృవీకరణ (మండల్ స్థాయి కమిటీచే ధృవీకరించబడింది)(4) ఇతర షరతులు:ఐదు సంవత్సరాల వ్యవధిలో ఒక కుటుంబం ఒక స్వయం ఉపాధి పథకానికి పరిమితం చేయ బడుతుంది.వీరికి ప్రాధాన్యత ఇవ్వబడు తుంది: మొదటి సారి ఈ ఎస్ ఎస్ ని పొందుతున్నఅభ్యర్థులు మహిళా అభ్యర్థులు (మొత్తం లక్ష్యంలో కనీసం 25శాతం)ముఖ్యంగా ఒంటరివితంతువులు వైకల్యాలున్న వ్యక్తులు(పిడ బ్ల్యూ డీ లు) (కనీసం 5శాతం)తెలంగాణ ఉద్యమ అమర వీరుల కుటుంబ సభ్యులు ఎస్సీ సబ్ వర్గీకరణ ఉద్యమం. స్వయం ఉపాధిలో ఇప్పటికే ఉన్న నైపుణ్యాలు కలిగిన అభ్యర్థులు(5.)అభ్యర్థులనమోదుదరఖాస్తు ప్రక్రియ:అర్హత గల అభ్యర్థులు నిర్ణీతగడువు లోపు తప్పనిసరిగా ఓ బి ఏం ఏం ఎస్ఎస్సీ పోర్టల్‌లోనమోదుచేసుకోవాలి.అభ్యర్థులు తప్పనిసరిగా నింపిన దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసి, అవసరమైన పత్రాలతో పాటు హార్డ్ కాపీని మండల ప్రజాపాలన సేవా కేంద్రం (గ్రామీణ ప్రాంతాల్లోనీ ఎంపిడిఓ కార్యాలయం) మున్సిపల్ కమిషనర్/జోనల్ కమిషనర్ కార్యాలయం (పట్టణ ప్రాంతాలు)లో సమర్పించాలి. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియలో దరఖాస్తుదారులకు సహాయం చేయడానికి మండల ప్రజాపాలన సేవా కేంద్రంలో హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేయ బడుతుందన్నారు.లబ్ధిదారుడు ఆర్థికంగా లాభసాటిగా ఉండే నచ్చినది ఏదైనా స్కీము ఎంచుకోవచ్చన్నారు.ఈనమోదు ప్రక్రియ తేది. 17మార్చ్.2025 నుండి 05.ఏప్రియల్2025 వరకు అందుబాటులో వు%శీ%టుందన్నారు.మరిన్ని వివరాల కొరకు జిల్లా వెనుకబడిన తరగతుల సేవ సహకార సంఘాల సంస్థ జిల్లావెనుకబడినతరగతుల అభివృద్ధి అధికారి కార్యాలయం, జనగామ నందు సంప్రదించగలరు గమనిక :- గత (5) సంవత్సరాలుగా బీసీ కార్పొరేషన్ప్రభుత్వం నుండి సబ్సిడీని పొందిన వ్యక్తులు వారి కుటుంబ సభ్యులు ఈపథకానికి అనర్హులనీ జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి,/ఈడీ కార్పొరేషన్)బి.రవీందర్ తెలిపారు.

# నష్టపోయిన మక్క రైతులకు పరిహారం

**ములుగు నవభూమి :** ములు గు జిల్లాలో మక్కజొన్న పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని, విత్తన సంస్థల నుంచి పరిహారం అందే లా చూస్తుందని రాష్ట్ర రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి హామీ ఇచ్చారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మక్కజొన్న విత్తన వైఫల్యంపై ఆయన రైతు విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేశ్‌రెడ్డి, సభ్యులు రాంరెడ్డి, గంగాధర్, నర్సింహారెడ్డి, వెంకన్నయాదవ్‌తో కలిసి స్థానిక అధికారులతో సమీక్ష నిర్వహించారు. ముందుగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మక్కజొన్న విత్తన వైఫల్యంపై చేపట్టిన చర్యలను వివరించారు. జిల్లాలో మొ త్తం 959 మంది రైతులు సాగుచేసిన 2,161 ఎకరాల్లోని మక్కజొన్న పంటకు నష్టం వాటిల్లిందన్నారు. విత్తన కంపెనీలు రైతుల బ్యాం కు ఖాతాల్లో నష్టపరిహారం డబ్బులు జమచేసేలా ఆదేశాలు జారీచేశామని తెలిపారు.రైతుల ఆరోగ్య విషయంలో జిల్లా వైద్యాధికారి ఆధ్వర్యంలో కమిటీ వేసి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రైతు ప్రతినిధులు మాట్లాడుతూ నష్టపోయిన మక్కజొన్న రైతులకు పరిహారం చెల్లించాలని, అధిక వడ్డీ రుణాలను నిరోధించాలని, రైతులకు ఏ విధమైన ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని కోరారు. అనంతరం కోదండరెడ్డి మాట్లాడుతూ పలు స్వల్ప, దీర్ఘకాలిక పరిష్కార మార్గాలతో రైతులను అన్ని విధాలా ఆదుకుంటామని, అధైర్యపడొద్దన్నా రు. బహుళ జాతి సంస్థలు విచ్చల విడిగా రైతులతో విత్తనోత్పత్తి చేయించి అన్నదాతల ను ఆర్థికంగా దెబ్బతీస్తున్నారని అన్నారు. ములుగు జిల్లాలో జరిగిన సంఘటనలు తెలి సి నిపుణుల కమిటీని వేశామన్నారు.బాధిత రైతులు, కంపెనీల ప్రతినిధులు, ఆర్గనైజర్లు, అన్ని శాఖల అధికారులతో చర్చించిన అనంతరం కమిషన్ ద్వారా ఒక నిర్థిష్టమైన పాలసీని రూపొందించి రాష్ట్రం మొత్తానికి వర్తింపజేసేలా ప్రభుత్వానికి అందజేస్తామన్నారు. బహుళ జాతి కంపెనీలు రైతులను మోసం చేసిన విషయం బట్టబయలైందన్నారు. ఆదివాసీ ప్రాంతంలో జరుగుతున్న చట్ట వ్యతిరేక కార్యక్రమాలు అడుగడుగునా కమిషన్ దృష్టికి వచ్చినట్లు తెలిపారు. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకొని త్వరలోనే నిపుణులు, మేధావులతో చర్చించి శాశ్వత పరిష్కారం చూపాలని ప్రభుత్వాన్ని వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ కోరనున్నదని కోదండరెడ్డి తెలిపారు. సమీక్షలో ఏటూరునాగారం ఐటీడీఏ పీవో చిత్రామిశ్రా, అదనపు కలెక్టర్‌లు మహేందర్‌జీ, సంపత్‌రావు, ఆర్డీవో వెంకటేశ్, సలహాదారులు నర్సింహారెడ్డి, రామాంజనేయులు, సుచరిత, విత్తన కంపెనీల ప్రతినిధులు, ఆర్గనైజర్లు, రైతులు పాల్గొన్నారు.ఇద్దరు విత్తన దళారులపై కేసులు.మక్కజొన్న విత్తన కంపెనీ దళారులపై వాజేడు, వెంకటాపురం పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదయ్యాయి. ఈ మేరకు మంగళవారం రాత్రి ఏఎస్పీ శివం ఉపాధ్యాయ వివరాలు వెల్లడించారు. వెంకటాపురం మండలం యోగిత నగ రం గ్రామానికి చెందిన రైతు పాయం రాం బాబు హైటెక్ కంపెనీ దళారీ మన్యం సురేశ్ వద్ద మక్కజొన్న విత్తనాలు కొనుగోలు చేసి నాలుగెకరాల్లో విత్తగా రూ.5 లక్షలు నష్టం వచ్చింది. అధిక దిగుబడులు వస్తాయని సురే శ్ చెప్పడంతో అతని మాటలు నమ్మి మోసపోయినట్లు రాంబాబు ఫిర్యాదు చేశాడు. అదేవిధం గా వాజేడు మండలం పూసూరు గ్రామానికి చెందిన రైతు జాడి రాంబాబు తొమ్మిది ఎకరాల్లో బేయర్ కంపెనీకి చెందిన విత్తనాలు సాగు చేసి నష్టపోయాడు. మంగపేట మండ లం తిమ్మంపేటకు చెందిన చిలకమారి వేణు అధిక దిగుబడి వస్తుందని నమ్మించడంతో విత్తనాలు తీసుకుని సాగు చేయగా రూ.7 లక్షల నష్టం రావడంతో జాడి రాంబాబు ఫి ర్యాదు చేశాడు. దీంతో సురేశ్, వేణుపై కేసులు నమోదు చేసినట్లు ఏఎస్పీ తెలిపారు.



## నాయి బ్రాహ్మణుల పోరాటానికి మద్దతు తెలిపిన ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్



**భూపాలపల్లి,మార్చి 26 నవభూమి ప్రతినిధి:** భూపాలపల్లి జిల్లా నాయి బ్రాహ్మణులు కార్పొరేట్ సెలూన్ కి వ్యతిరేకంగా చేస్తున్న పోరాటానికి బుధవారం రోజు ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి మద్దతు తెలిపాడు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలో కొత్తగా ప్రారంభించ నున్న కార్పొరేట్ సెలూన్ వ్యవస్థను రద్దు చేయాలని నాయి బ్రాహ్మణులు పోరాడుతున్న విషయం తెలుసుకొని వెంటనే ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి వారి దగ్గరికి వెళ్లి నాయి బ్రాహ్మణ సంఘానికి మద్దతు తెలియజేశారు.అలాగే అయిలి మారుతి మాట్లాడుతూ నాయి బ్రాహ్మణులు చాలా నిరుపేద కుటుంబాలకు చెందిన వారు కాబట్టి వారి కుల వృత్తి పై ఆధారపడి జీవిస్తున్నారని,ఈ కార్పొరేట్ సెలూన్ వ్యవస్థ వల్ల వారి కుటుంబాలు రోడ్డున పడాల్సి వస్తాయి కాబట్టి వీరి పోరాటాన్ని ప్రభుత్వం గుర్తించి కార్పొరేట్ సెల్యూట్ వ్యవస్థను వెంటనే రద్దు చేయాలని అయిలి మారుతి ప్రభుత్వాన్ని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు.లేకుంటే అన్ని కుల సంఘాల ఆధ్వర్యంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని అన్నాడు.

## రాజీవ్ యువ వికాస్ పథకానికి దరఖాస్తుల స్వీకరణ

### మహాముత్తారం ఎంపీడీవో శ్రీనివాస్ రావు



**మహాముత్తారం మార్చి26 నవభూమి:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాస్ - 2025 పథకం క్రింద అందరూ దరఖాస్తు చేసుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ రావు కోరారు. అన్ని కులాల వారికి స్వయం ఉపాధి కల్పించేందుకు రు:50000 100% సబ్సిడీ, రు:500001/- నుండి100000/-90%, 100001/- నుండి 200000/-80% సబ్సిడీ,200001/- నుండి 400000/-70% సబ్సిడీ కలదని అన్నారు. అభ్యర్థులు మీ సేవలో దరఖాస్తు చేసుకుని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సమర్పించాలన్నారు. అన్ లైన్ దరఖాస్తు పత్రం ,ఆధార్ కార్డు,పాన్ కార్డ్ ,రేషన్ కార్డ్,కుల ధృవీకరణ పత్రం,ఆదాయ ధ్రువీకరణ పత్రం, 3 పాస్ ఫోటోలు వంటి జిరాక్స్ పత్రాలు జతపరిచి మూడు జిరాక్స్ సెట్స్ మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో సమర్పించాలని ఎంపీడీవో కోరారు.

## గుడుంబా స్థావరాలపై ఉక్కు పాదం మోపినా ఎక్సైజ్ సీఐ:

### పాలకుర్తి ఎక్సైజ్ సీఐ సంతోష్

**పాలకుర్తి నవభూమి మార్చి 26** జిల్లాలోని పాలకుర్తి మండలం మల్లంపల్లి శివారు దుబ్బతండలో గుగులోతు విజయ నాటుసారా తయారు చేస్తుందన్న పక్కా సమాచారంతో బుధవారం పాలకుర్తి ఎక్సైజ్ సీఐ సంతోష్ దాడులు నిర్వహించి,5 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి, 5 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ సంతోష్ తెలిపారు.



## పాస్టర్ పగడాల ప్రవీణ్ మృతి పట్ల కాటారంలో ఘన నివాళు లు,క్రొవ్వత్తుల ర్యాలీ

### పాస్టర్ పగడాల ప్రవీణ్ మృతి క్రైస్తవులకు తీరని లోటు

### కాటారం డివిజన్ పాస్టర్స్ ఫెలోషిప్ కమిటీ అధ్యక్షుడు పాస్టర్ డేవిడ్ మార్క్





**కాటారం,మార్చి 26 నవభూమి ప్రతినిధి:**కాటారం డివిజన్ పాస్టర్స్ ఫెలోషిప్ కమిటీ ఆధ్వర్యంలో లో సబ్ డివిజన్ పాస్టర్లు మరియు క్రైస్తవ విశ్వాసులు కలిసి ఇటీవల అనుమానాస్పద రీతిలో మృతి చెందిన పాస్టర్ ప్రవీణ్ పగడాల గారికి నివాళిగా గారెపల్లి అంబేద్కర్ కూడలి వద్ద క్రొవ్వత్తులతో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సబ్ డివిజన్ పాస్టర్లు,క్రైస్తవులు పాల్గొన్నారు.కాటారం డివిజన్ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు పాస్టర్ డేవిడ్ మార్క్ మాట్లాడుతూ పాస్టర్ ప్రవీణ్ మృతి క్రైస్తవులకు తీరని లోటని అన్నాడు.వారి మరణం చుట్టూ ఉన్న అనుమానాలను ప్రభుత్వం వెంటనే విచారణ చేసి దీని వెనుక ఎవరైనా సంఘ విద్రోహ శక్తులు ఎవరైనా ఉంటే వారిని కఠినంగా శిక్షించి క్రైస్తవులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశాడు.ఈ కార్యక్రమంలో డివిజన్ పాస్టర్ కమిటీ సభ్యులు పాస్టర్లు డేవిడ్ మార్క్,బన్సీలాల్,ప్రకాష్, ఐజాక్,జీవరత్నం,దానియేలు,బ్రదర్ ప్రభుదాస్, ఆయా మండలాల పాస్టర్ల కమిటీ అధ్యక్షులు, సంఘ పెద్దలు,యూత్ నాయకులు పాల్గొన్నారు.

## రంజాన్ సందర్భంగా ముస్లిం సోదరీమణులకు చీరల పంపిణీ



**కాటారం,మార్చి 26 నవభూమి ప్రతినిధి:**రంజాన్ మాసం సందర్భంగా మహాదేవపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో పేద ముస్లిం సోదరీమణులకు మాజీ జడ్పీటీసీ గుడాల అరుణ - శ్రీనివాస్ దంపతులు చీరలు పంపిణీ చేశారు. మహాదేవపూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా పనిచేసిన గుడాల శ్రీనివాస్ తండ్రి గారైన కీర్తిశేషులు గుడాల రమణయ్య జ్ఞాపకార్థం చీరలు పంపిణీ చేసినట్లు మాజీ జెడ్పిటిసి గుడాల అరుణ శ్రీనివాస్ లు తెలిపారు.ఈ చీరల పంపిణీ కార్య క్రమంలో ప్రజా సేవకుడు గుడాల శ్రీనివాస్,తల్లి గుడాల కనక లక్ష్మీ,మాజీ జడ్పీటీసీ గుడాల అరుణ పాల్గొన్నారు.

## రూ.5,18,000 పలికిన బచ్చన్నపేట అంగడి వేలం పాట

**బచ్చన్నపేట, మార్చి 26 :** బచ్చన్నపేట మండల కేంద్రం అంగడి (సంత) వేలం పాటలు బుధవారం గ్రామపంచాయతీ ఆవరణలో అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సంతల వేలం పాట పంచాయతీ కార్యదర్శి నరసింహ చారి అధ్యక్షతన నిర్వహించగా పశువుల సంత వేలాన్ని రూ.5,18,000 కు గాను మంచాల వినయ్ దక్కించుకున్నారు.తై బజార్ వేలం పాటను రూ.2,55 ,000 కు గాను దేవిని నాగేష్ దక్కించుకున్నారు.

## అయిత రాజును పరామర్శించిన ఝాన్సీరెడ్డి

### పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి



**పాలకుర్తి నవభూమి మార్చి 26** జనగామ జిల్లా కొడకండ్ల మండలం రంగాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు అయిత రాజు ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై హాస్పిటల్ లో చికిత్స పొంది ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటుండగ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి బుధవారం రాజు ఇంటివద్ద కు వెళ్లి ఆరోగ్య పరిస్థితి, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.ఈకార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షులు సురేష్ నాయక్, మండల యూత్ అధ్యక్షులు యాకేష్,నాయకులు అందే యాకయ్య,మహిళ నాయకురాల్లు, యువజన నాయకులు, స్థానిక గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులున్నారు.

## యువతరాన్ని మోసం చేసేందుకే రేషన్ కార్డు నిబంధన

### రాజీవ్ యువ వికాస పథకంపై ఏఐవైఎఫ్ ఆరోపణలు

**అమరచింత, మార్చి 26 : కాంగ్రెస్** సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల ముందు ఆరు గ్యారంటీల హామీలతో ప్రజలను నిలువునా ముంచి అధికారంలోకి వచ్చి.. తీరా హామీలను నెరవేర్చాలని నిలదీసిన వారినంతా కేసుల పేరుతో భయభ్రాంతులకు గురిచేసి కాలయాపన కొనసాగిస్తుందని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కుతుబ్ ఆరోపించారు.ఇప్పుడు నిరుద్యోగ యువతకు చేయూతనిచ్చేందుకు అంటూ రాజీవ్ యువ వికాస పథకం పేరుతో వడ్డీ లేని రుణాలను ఇస్తామంటూ అందుకు రేషన్ కార్డు జతపరచాలని నిబంధన పెట్టడం స్థానిక ఎన్నికల ముందు యువతరాన్ని మరోసారి మోసం చేయడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు.రేషన్ కార్డు నిబంధన తక్షణమే తొలగించాలి..రాజీవ్ యువ వికాస పథకానికి దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం పెట్టిన రేషన్ కార్డు నిబంధనను తక్షణమే తొలగించాలని ఇవాళ అమరచింత తహసీల్దార్ రవికుమార్‌కు ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేశామని పదేపదే వేదికలపై ప్రకటనలు చేస్తున్నా.. ఏ ఒక్కచోట ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ఒక్కటి కూడా పూర్తిగా అమలు కావడంలేదని అడిగిన వారిని భయభ్రంతులకు గురిచేస్తూ కేసులు పెట్టి వేధింపులకు పాల్పడుతున్నారని కుతుబ్ ఆరోపించారు.రాజీవ్ యువ వికాస పథకానికి రేషన్ కార్డు నిబంధన ఎత్తివేయకపోతే ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలకు పూనుకుంటామని కుతుబ్ వెల్లడించారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఏఐవైఎఫ్ నాయకులు ఎర్రన్న, నిస్సార్, వినోద్ కుమార్ తదితరులు ఉన్నారు.

